అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో..

# అకడమిక్ ఆడిట్

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు.. ఆచార్యుల హాజరును పరిశీలించేందుకు అధికారులు కొత్త విధానాన్ని అమలుచేయనున్నారు. ప్రతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బోధించేందుకు సరైన సంఖ్యలో ఆచార్యులు.. సహ ఆచార్యులు.. సిబ్బంది ఉన్నారా! లేదా! పరిశోధనలు నిర్వహించేందుకు ప్రయోగశాలలున్నాయా! అన్న అంశాలను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నారు. 'అకడమిక్ ఆడిట్' పేరుతో కొంతమంది అధికారులను బృందంగా ఏర్పాటుచేయనున్నారు.

- ఆకస్మిక తనిఖీలకు జేఎన్‌టీయూ యోచన
- కొత్త విద్యా సంవత్సరం నుంచి అమలు

- ప్రత్యేక బృందం సభ్యులు కళాశాలల్లో పరిస్థితులను పరిశీలించనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనలు, జేఎన్‌టీయూ మార్గదర్శకాలు పాటించడంలేదని గుర్తించి నివేదికలు సమర్పించిన వెంటనే చర్యలు తీసుకోనున్నారు. విద్యార్థులు, ఆచార్యుల నిష్పత్తికి అనుగుణంగా బోధన సిబ్బంది లేకపోయినా.. నిర్ణీత సంఖ్యలో ప్రయోగశాలలు లేకున్నా యాజమాన్యాలకు తాఖీదులిచ్చి



గడువులోగా ప్రమాణాలు పాటించాలంటూ హెచ్చరించనున్నారు.

**తరుచు ఆరోపణలు.. వేలిముద్రల ఆచార్యులు**

- జేఎన్‌టీయూ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తగిన సంఖ్యలో లేరని ఆరోపణలొస్తున్నాయి.

**కమ్యూనికేషన్ స్కిల్స్ లేవు..**

- అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో 60 శాతం మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేవని జేఎన్‌టీయూ అధికారులు గుర్తించారు. ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తైనా వారికి ఉద్యోగాలు రావడం లేదంటూ పలు అధ్యయనాల నేపథ్యంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో బోధనా ప్రమాణాలపై దృష్టి సారించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు

పలానా కళాశాలలో ఫ్యాకల్టీ లేదని, ల్యాబ్‌లు లేవంటూ తల్లిదండ్రులు ఉపకులపతి, రిజిస్ట్రార్ కార్యాలయాలకు లేఖలు రాస్తున్నారు.

- జేఎన్‌టీయూ పరిధిలో 215 అనుబంధ గుర్తింపు కళాశాలలుండగా.. వాటిల్లో 3.50 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు బీటెక్, ఎంటెక్ పూర్తిచేసిన వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమిస్తున్నారు. మరికొన్ని కళాశాలలు ప్రొఫెసర్లను నియమించుకుని బయోమెట్రిక్ హాజరు వేయించుకుని పంపుతున్నారు. ఇంకొన్ని కళాశాలల్లో చాలామంది బోధనా సిబ్బంది లేకపోవడంతో కాగితాలపైనే ఆచార్యులను నియమించుకుంటున్నారు.

30శాతంమంది కూడా ఎంపిక కావడం లేదని తెలుసుకున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న జేఎన్‌టీయూ అధికారులు అకడమిక్ ఆడిట్ ద్వారా లోపాలు గుర్తించి వాటిని సవరించుకోవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రెండు, మూడు నెలల గడువులోపు లోపాలను సవరించుకోకపోతే కఠినంగా చర్యలు చేపట్టనున్నారు. బోధనా ప్రమాణాలు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని జేఎన్‌టీయూ ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'కు తెలిపారు.

ఈనాడు, హైదరాబాద్

# అధ్యాపకుల పరిశోధనకు ఏఐసీటీఈ ప్రోత్సాహం

- ల్యాబ్ టూ మార్కెట్ పేరిట కొత్త పథకం ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: పరిశోధనలను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే లక్ష్యంతో అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) తాజాగా ల్యాబ్ టూ మార్కెట్ పేరిట పరిశోధనా ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకానికి మొత్తం రూ.60 కోట్లు ఖర్చు చేయనున్నారు. అందులో రూ.10 కోట్లు పాలిటెక్నిక్ కళాశాలల్లోని అధ్యాపకులకు కేటాయిస్తారు. ఏఐసీటీఈ గుర్తింపు పొందిన కళాశాలల్లోని అధ్యాపకులు కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, అంతరిక్ష టెక్నాలజీ తదితర ఆధునిక రంగాల్లోని ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తారు. ఒక్కో ప్రాజెక్టుకు గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు పొందవచ్చు. దీనికి సంబంధించి ప్రతిపాదనలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఈ నెల 9 నుంచి జులై 31 వరకు పంపవచ్చు.